ఆంధ్రజ్యోతి

తమిళనాడు • శుక్రవారం 26 అక్టోబరు 2018

## శ్రీరామచంద్రా వైద్యకళాశాలలో

# నర్సింగ్ శిక్షణపై జాతీయ సదస్సు




టి.నగర్, అక్టోబరు 25: పోరూరులోని శ్రీరామచంద్రా వైద్యకళాశాలలో నర్సింగ్ శిక్షణపై జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సును లక్ష్మీసుందర వదనన్ ఆసుపత్రి డాక్టర్ మల్లికా తిరువదనన్ ప్రారంభించి ప్రసంగిస్తూ రోగులకు చికిత్సలందించటంలో డాక్టర్ల తర్వాత నర్సులే కీలకపాత్రను పోషిస్తున్నారని తెలిపారు. పవిత్రభావంతో సేవలు చేస్తే తీవ్రమైన రోగాలతో బాధపడేవారు కూడా త్వరగా కోలుకుంటారని పేర్కొన్నారు. ఈ సదస్సులో శ్రీరామచంద్రా వైద్య కళాశాల నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్ సుశీల, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుహాస్ ప్రభాకర్, మెడికల్ అంకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ మాణిక్కవాసగమ్, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ కె. ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.